తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
21 జూలై 2026
పేజీలు : 8

# ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలే శ్రేయస్కరం

**ప్రభుత్వ ప్రధాన సలహాదారు సుదర్శన్ రెడ్డి**

- ఎల్‌నినో ప్రభావంపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష
- తక్కువ నీటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశం





**నిజామాబాద్, జూలై 20 (జనంసాక్షి):**
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. గ్రామస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తూ, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎల్‌నినో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీసు అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు, ఆదర్శ రైతులు హాజరయ్యారు.సమావేశంలో శ్రీరాంసాగర్, నిజాంసాగర్ తదితర జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, విద్యుత్ అవసరాలు తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును రైతులు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. సోలార్ ఫెన్సింగ్‌కు సబ్సిడీ, తీగజాతి కూరగాయలు, పాడి పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో 45 శాతం వర్షపాతం లోటు నమోదైందని, రైతులకు పంటల వైవిధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, మిగిలిన సాగు విస్తీర్ణంలో ఆరుతడి పంటలు సాగు చేయాలని, భూగర్భ జలాల పెంపుకు సోక్‌పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, రైతు వేదికల ద్వారా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు.

# కప్పలవాగు చెక్‌డ్యామ్ ధ్వంసం..
# రైతుల బతుకుల్లో చీకట్లు..

- ఏడాది కావస్తున్న మరమ్మతులు లేవు..
- అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం
- సాగునీటి కోసం అన్నదాతల ఎదురుచూపులు
- పంట భూములు కోల్పోయిన రైతుల ఆవేదన





**సిరికొండ , జూలై 20 (జనంసాక్షి):**
సిరికొండ మండలంలోని చిన్న వాల్గొట్ గ్రామ రైతుల ఎన్నో ఏళ్ల కలను సాకారం చేస్తూ నిర్మించిన కప్పలవాగు చెక్‌డ్యామ్ ప్రస్తుతం రైతుల పాలిట సమస్యగా మారింది. సుమారు రూ.9 కోట్ల వ్యయంతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చొరవతో నిర్మించిన ఈ చెక్‌డ్యామ్ గ్రామ వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉండేది. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి, బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడి రైతులకు సాగుకు ఎంతో తోడ్పాటును అందించింది.
కానీ గత ఏడాది కురిసిన భారీ వర్షాలు రైతుల ఆశలను తలకిందులు చేశాయి. ముత్యాల చెరువు (మినీ ప్రాజెక్టు) తెగిపోవడంతో వచ్చిన ఉద్ధృత వరద ప్రవాహానికి కప్పలవాగు చెక్‌డ్యామ్ తీవ్రంగా దెబ్బతింది. వరద ఉధృతికి చెక్‌డ్యామ్ పక్కనున్న కట్ట తెగిపోవడంతో భారీగా నీరు పంట పొలాల్లోకి ప్రవహించింది. దీంతో రైతుల పంట భూములు కోతకు గురై, ఇసుక మేటలు పేరుకుపోయి సాగుకు పనికిరాకుండా మారాయి.
ఈ ఘటనతో చెక్‌డ్యామ్ పక్కన ఉన్న సుమారు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి కోతకు గురైందని రైతులు తెలిపారు. మరో 20 ఎకరాల వరకు ఇసుక మేటలు పేరుకుపోవడంతో పంట భూములను తిరిగి సాగుకు అనుకూలంగా మార్చుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. కొందరు రైతులు సొంత ఖర్చులతో ఇసుకను తొలగించుకుని పొలాలను కాపాడుకునే ప్రయత్నం చేశారు. కానీ జరిగిన నష్టానికి ఇప్పటి వరకు ఎలాంటి పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏడాది కావస్తున్న కదలని పనులు**
చెక్‌డ్యామ్ ధ్వంసమై ఏడాది గడుస్తున్నా

వార్తా లోపలి పేజీలో

# ప్రతి విద్యార్థికి పదవ తరగతి కీలకం

**ప్రతి రోజు తరగతులకు హాజరు కావాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 20 (జనంసాక్షి)**
ప్రతి విద్యార్థికి జీవితంలో 10వ తరగతి కీలకమని,విద్యార్థులు తరగతులకు ప్రతి రోజూ హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదేశించారు.వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కిచెన్ లోని పరిసరాలు,మెనూ చార్ట్ ప్రకారం భోజనం సిద్ధం చేశారా అని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో బియ్యం,పప్పులు గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యత,రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ రోజూ తరగతులకు హాజరు కావాలని, ప్రణాళిక ప్రకారం చదవాలని,గత ప్రశ్న పత్రాలు సాధన చేయాలన్నారు.చదువుతో పాటు తీరిక సమయంలో రోజు ఆటలు ఆడాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,తినక ముందు తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు.

# సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్

**నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన**



**మల్లాపూర్ , జూలై 20(జనంసాక్షి)**
మల్లాపూర్ మండలం నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు.
నడికుడగ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులు, గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ రాంచందర్ , సర్వేయర్ కుమారస్వామి, సర్పంచ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# బహుజనులంతా సంఘటితం కావాలి

**- మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం**

**- ఈనెల 26న హైదరాబాద్ లో చత్రపతి సాహూజీ మహారాజ్ జయంతి సదస్సు**

**పెద్దపల్లి,జూలై 20(జనంసాక్షి) :**
తెలంగాణలోని బహుజానులంతా సంఘటితం కావాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1902 లోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఛత్రపతి సాహు మహారాజ్ 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. నేటి పాలకులు 80 శాతం పైగా ఉన్న బహుజన వర్గాలకు రిజర్వేషన్లు సరిగా అందకుండా చేస్తూ వారిని దేశ సంపదకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఛత్రపతి సాహు మహారాజ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ఉద్యమానికి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా బహుజన సేన ఆద్వర్యంలో హైదారాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే సదస్సుకు ప్రజాస్వామిక వాదులు, బహుజన సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు నోమూరి శ్రీధర్, నూనె కుమార్, ఆసం తిరుపతి, కట్కూరి సందీప్, గద్దల శంకర్, సంకెనపల్లి లక్ష్మణ్, బి. లక్ష్మణ్, లింగంపల్లి శంకర్, రాగమల్ల మధుకర్,దొడ్ల రమేష్, కోల శ్రీనివాస్,నల్లవెల్లి శంకర్,కొంకటి లింగమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ గామురళీధర్ రావు బాధ్యతల స్వీకరణ

**సుల్తానాబాద్,జూలై 20 (జనంసాక్షి) :**
మండలంలోని చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ గా గౌరవెల్లి మురళీధర్ రావు సోమవారం చిన్నకల్వల సింగిల్ విండో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.మురళీధర్ రావు తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు రుణపడి ఉంటానని మురళీధర్ రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నకల్వల సింగిల్ విండో సీఈవో వల్ల కొండ రమేష్ తో పాటు,డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 20 (జనంసాక్షి);**
ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కాగా ప్రజావాణి మొత్తం 175 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాల్లోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కి 6, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 4 ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి.ఇట్టి ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ రాజన్న ఆలయంలో వర్ణయాగానికి విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానం

**వేములవాడ జూలై20(జనంసాక్షి):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఆలయంలో వేద విద్యా పరిరక్షణ, ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తూ జూలై 21 నుంచి 26, వరకు వేద పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు భీమేశ్వర సదన్ (మైత్రి గెస్ట్ హౌస్) సమీపంలో నిర్వహించబడనున్నాయి. దేశ నలుమూలల నుండి వివిధ ప్రాంతాల నుంచి వేద విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొని తమ వేదాధ్యయన ప్రతిభను ప్రదర్శించనున్నారు. వేద పారాయణం, మంత్రోచ్ఛారణ, స్వర శుద్ధి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం అందించనున్నారు.అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు జూలై 30, నుంచి ఆగస్టు 1, వరకు మూడు రోజుల పాటు "వర్ణయాగం"ను ఘనంగా నిర్వహించనున్నారు. వేదోక్త విధానంలో నిర్వహించే ఈ మహాయాగం ద్వారా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకాలంలో వర్షాలు కురవడం, పాడిపంటలు సమృద్ధిగా పండడం, దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. వర్ణయాగం వేద సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడే విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమంగా భావించబడుతోంది.ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని ఆలయ అధికారులు సోమవారం రోజు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఆలయ ఈవో రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఈవో నవీన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగుల మహేష్, ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు నమ్మిలికొండ ఉమేష్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు కలిసి కార్యక్రమాల వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, వేద పరీక్షలు , వర్ణయాగం వంటి కార్యక్రమాలు వేద సంస్కృతి పరిరక్షణకు, యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడానికి, సమాజ శ్రేయస్సు కోసం సామూహిక ప్రార్థనలు నిర్వహించడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.

# వేములవాడ రాజన్న అన్నదాన ట్రస్టుకు రూ.7.01 లక్షల విరాళం

**- స్వామివారి కృపతోనే విరాళమిచ్చాం లక్ష్మీనారాయణ**



**వేములవాడ జులై 20 (జనంసాక్షి):**
వేములవాడ రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన పసుల లక్ష్మీనారాయణ, జనాబాయి దంపతులు రూ. 7,01,116 విరాళంగా అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో విరాళం అందించిన అనంతరం, స్వామివారి సేవలో భాగస్వామ్యం కావడం పట్ల దాత లక్ష్మీనారాయణ ఆనందభాష్పాలతో పర్యంతమయ్యారు. స్వామివారి అనుగ్రహంతోనే ఈ విరాళం ఇవ్వగలిగానని తన భక్తిని చాటుకున్నారు. ఆలయ అధికారులు దాతలకు స్వామివారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగం రావు, రాకేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. దాతల కుటుంబానికి రాజరాజేశ్వర స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని అధికారులు ఆకాంక్షించారు.

## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట గ్రామ రైతులకు మంగళవారం ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద ఎల్నీనో ప్రభావం – ప్రత్యామ్నాయ పంటలపై, బోరు బావుల రీఛార్జ్ స్ట్రక్చర్లపై అవగాహన కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో దుర్గరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున కార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులందరూ పాల్గొనాలని సూచించారు.

## ఆలయాలకు విరాళం ఇచ్చిన పబ్బ దంపతులకు సన్మానం



**ఎల్లారెడ్డిపేట,జూలై, (జనంసాక్షి 20) :**
ఓ భక్తుడు మూడు ఆలయాలకు భారీగా విరాళం అందజేసి దైవభక్తిని చాటుకున్నాడు. ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రానికి చెందిన పబ్బ శంకరయ్య గుప్తా – వజ్రమ్మ దంపతులు శ్రీవేణుగోపాల స్వామి ఆలయానికి రూ. 101116, పురాతన శివాలయానికి రూ. 101116, రాచెల్లి హనుమండ్ల ఆలయానికి రూ. 50116 రూపాయలు అర్చకులు హనుమండ్ల సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండం సుధాకర్ రెడ్డికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తాము అందించిన విరాళాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విరాళం అందించిన దంపతుల పేరిట అర్చకులు ప్రత్యేక అర్చన చేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రవిగుప్తా, బొమ్మకంటి వెంకన్న గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ భూములకు రక్షణ కరువు



**భిక్కనూరు జూలై 20 (జనం సాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో గల ప్రసిద్ధిగాంచిన శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రం భిక్కనూరు,దేవదాయ శాఖ భూముల పరిరక్షణ లేకుండా అన్యక్రాంతం అవుతున్నాయి, వివరాలకు వెళ్లితే కాచాపూర్ గ్రామంలో కుల సంఘం ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు,ఈఫంక్షన్ హాల్ కు వెళ్లడానికి దారి లేక దేవాదాయ శాఖకు చెందిన పట్టా భూమి సర్వే నంబర్ 1214 గల దాని నుండి రోడ్డు వేయడానికి ఎం.ఎల్.సి నిధులు మంజూరు చేయించి సి.సి రోడ్డు వేయడానికి చదును చేయించారు, ఈవిషయం తెలుసుకున్న గ్రామస్తులు యువకులు పనులు చేపట్టకుండా అడ్డుకున్నారు, గ్రామంలోని దేవదాయ శాఖ ఆధీనంలోని భూమిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యువకులు పేర్కొన్నారు,సంబంధిత అధికారులు చట్టపరమైన ప్రక్రియలు లేకుండా దేవాలయ భూముల్లో ఎటువంటి సి,సి రోడ్డు,లేదా తాత్కాలిక నిర్మాణాలు పనులు చేపట్టా రాదని గ్రామస్తులు యువకులు తెలిపారు,తమ గ్రామ పెద్దలు తరతరాలుగా ఈభూములను సంరక్షిస్తూ వచ్చారని అదే బాధ్యతతో నేటి యువత కూడా దేవదాయ శాఖ భూముల పరిరక్షణలో అన్ని వర్గాల ప్రజలు,యువకులు ప్రజాప్రతినిధులు సహకరించాలని గ్రామ యువత పిలుపునిచ్చింది.



# కప్పలవాగు చెక్‌డ్యామ్ ధ్వంసం.. రైతుల బతుకుల్లో చీకట్లు..





అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ఏప్రిల్, మే నెలల్లో అధికారులు వచ్చి సర్వే పేరుతో పరిశీలనలు చేసినా, ఆ తర్వాత పనులు మాత్రం ముందుకు సాగలేదని తెలిపారు. రైతుల సమస్యను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు కాలయాపన చేయడం బాధాకరమని పేర్కొన్నారు.

**సాగునీటి కోసం రైతుల తిప్పలు**

ఒకవైపు ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు తగ్గిపోవడం, మరోవైపు చెక్‌డ్యామ్ దెబ్బతినడంతో వర్షపు నీటిని నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అడపాదడపా కురిసే వర్షపు నీటిని కూడా ఒడిసి పట్టుకోలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. భూమినే నమ్ముకుని జీవిస్తున్న రైతులకు కష్టాలు మొదలయ్యాయని, సాగు చేయాలన్నా నీటి భరోసా లేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. గతంలో ఈ చెక్‌డ్యామ్ వల్ల బోర్లు, బావుల్లో నీరు సమృద్ధిగా ఉండేదని, ప్రస్తుతం పరిస్థితి మారిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రైతు రోండ్ల సాగర్ రెడ్డి ఆవేదన**

రైతు రోండ్ల సాగర్ రెడ్డి మాట్లాడుతూ, "కప్పలవాగు చెక్‌డ్యామ్ మా గ్రామ రైతులకు ఎంతో ఉపయోగపడేది. గత ఏడాది వరదలకు ఇది ధ్వంసమై మా పంట భూములు నష్టపోయాయి. ఇసుక మేటలు తొలగించుకోవడానికి చాలా ఖర్చు చేయాల్సి వచ్చింది. అధికారులు సర్వేలు చేస్తున్నారు కానీ పనులు మాత్రం ప్రారంభించడం లేదు. రానున్న వర్షాలతో మరింత నష్టం జరగకముందే చెక్‌డ్యామ్ మరమ్మతులు పూర్తి చేయాలి" అని కోరారు.

**రైతు కుంట శ్రీనివాస్ ఆవేదన**

రైతు కుంట శ్రీనివాస్ మాట్లాడుతూ, "చెక్‌డ్యామ్ దెబ్బతినడంతో వర్షపు నీరు నిల్వ కావడం లేదు. గతంలో ఈ ప్రాంతంలో నీటి సమస్య తక్కువగా ఉండేది. ఇప్పుడు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. చెక్‌డ్యామ్ పక్కన ఉన్న రైతుల పొలాలకు ప్రతి వర్షాకాలంలో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు వెంటనే స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు.

**రైతు రాజు మాటలు ఆచరణలో కనిపించాలి**

కర్షకుడి కష్టం ప్రభుత్వానికి కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతే రాజు చేస్తామని చెప్పిన మాటలు గద్దెనెక్కే వరకే పరిమితమయ్యాయని, చేతల్లో మాత్రం రైతుల సమస్యలకు పరిష్కారం కనిపించడం లేదని విమర్శిస్తున్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్‌డ్యామ్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని, కోతకు గురైన ప్రాంతాల్లో రక్షణ గోడలు నిర్మించాలని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.వర్షాకాలం పూర్తిగా కొనసాగుతున్న నేపథ్యంలో మరోసారి భారీ వరదలు వస్తే పంట భూములకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కప్పలవాగు చెక్‌డ్యామ్‌కు శాశ్వత పరిష్కారం చూపాలని చిన్న వాల్గొట్ గ్రామ రైతులు కోరుతున్నారు.



## సర్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్


**కమ్మర్పల్లి జులై 20(జనంసాక్షి)**

మండలంలోని సర్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అధికారులను కోరారు.సోమవారం రోజున ఆయన కమ్మర్పల్లి తాహాశీసిల్దార్ కార్యాలయంలో యం.సురేష్ తో మాట్లాడి సర్ నమోదు ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇంకా మిగిలిపోయిన ఓటరులను తొందరగా నమోదు చేయాలని బి ఎల్ ఏ లు మరియు బిఎల్ఓ లు 100% ఓటర్ల ఏన్యుమరేషన్ పూర్తి చేసేంతవరకు విశ్రమించ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,మాజీ అధ్యక్షులు సుంకేట రవి,కిషన్ కేత్ ఉపధ్యక్షులు పడిగేలా ప్రవీణ్, బుచ్చి మల్లయ్య,నిమ్మ రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

## చౌట్ పల్లి ప్రభుత్వ పాఠశాలకు డెస్క్ బెంచిలు అందజేత


**కమ్మర్పల్లి జులై 20(జనంసాక్షి)**

మండలంలోని చౌట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 15 డెస్క్ బెంచీలు సుమారు 62,000 రూపాయల విలువ గల బెంచీలను ఏనుగు దయానంద రెడ్డి సోమవారం రోజున విద్యార్థుల సౌకర్యం కొరకు అందజేసినట్టు మండల విద్య అధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేర ఆంధ్రయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం బెంచిలు అందజేసిన ఏనుగు దయానంద రెడ్డి కి బెంచిల అందజేతకు కృషిచేసిన బాల్కొండ పిడి జైడి రాజ కుమార్ కు పాఠశాల విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహబూబ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు..!

- ఏడాది కాలంగా వృథా అవుతున్న విద్యుత్
- నిద్రవస్తలో విద్యుత్ శాఖ అధికారులు
- ఇప్పటికైనా కళ్ళు తెరిచేనా



**సదాశివనగర్, జూలై 20 (జనంసాక్షి):** సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలోని ఐదవ వార్డులో వీధి విద్యుత్ దీపాలు పట్టపగలే వెలుగుతూ ప్రభుత్వ విద్యుత్‌ను వృథా చేస్తున్నా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో సుమారు ఏడాది కాలంగా పగటి వేళల్లో కూడా వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నప్పటికీ వాటిని నిలిపివేసే చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలు మార్లు పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ, విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఒకవైపు విద్యుత్‌ను ఆదా చేయాలని ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే, మరోవైపు అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ విద్యుత్ వృథా కావడం దురదృష్టకరమని స్థానికులు అంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి లోపాన్ని సరిచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజాధనం, విద్యుత్ వృథా కాకుండా విద్యుత్ శాఖ ఇకనైనా కళ్లు తెరిచి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



## కంబాపూర్ గ్రామ పారిశుద్ధ్యం పై హల్ చల్

**పిట్లం జూలై 20 (జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని కంబాపూర్ గ్రామంలో పురవిధుల్లో కలియ తిరిగి పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ స్థానిక సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ పారిశుద్ధ్యం పై హల్ చల్ చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం అవడంతో దోమల బెడద, పశు వుల తాగునీటి తొట్టెలో ఆకులు, వర్షపు నీరు చేరి బురదతో పేరుకుపోయింది. జల వ్యాధులు రాకుండ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సోమవారం రోజున పంచాయతీ సిబ్బంది కూలీలతో తొట్టిలోని నీటిని మొత్తం తీసివేసి బ్లీచింగ్, ఫినాయిల్ తో శుభ్రం చేయించారు. వర్షాకాలంలో అంటూ రోగాలు ఎక్కువగా వస్తాయి. గ్రామ వార్డులలో ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే వార్డు సభ్యులు తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని అన్నారు. సర్పంచ్ వీధిలో పర్యటించడం పై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఆమె వెంట గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పశువులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు

**పిట్లం జూలై 20(జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపుగల్ గ్రామ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా తరలిస్తున్న 9 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. వీటిని బాన్సువాడ నుండి సంగారెడ్డి పశువుల సంతకు అక్రమంగా తరలిస్తున్నారని విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. వీటిలో రెండు బర్రె దూడలు, రెండు ఎడ్లు, మూడు ఆవులు, రెండు ఆవు దూడలు కలవు, సదురు డ్రైవర్ తలాటి సంతోష్, వాహన యజమాని పోల్కంపల్లి శేఖర్, పశువులను అక్రమంగా తరలిస్తున్న మహమ్మద్ మునీర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ కార్యక్రమాలపై రివ్యూ సమావేశం.

### డిపిఎం ఫైనాన్స్ రాజయ్య..



సదాశివనగర్ **జూలై 20 (జనం సాక్షి)** మండలం ఐకెపి కార్యాలయంలో సోమవారం బ్యాంకు లింకేజీ రుణాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన జిల్లా ప్రాజెక్టు మేనేజర్. రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2026- 27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బ్యాంకు లింకేజీ టార్గెట్ 37 కోట్లకు డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ మూడు మాసాల గాను 430 గ్రూపులు. ఎనిమిది కోట్ల 50 లక్షలు టార్గెట్ నిర్దేశించగా జూన్ 30 నాటికి 114 గ్రూపులు ఏడు కోట్ల 85 లక్షలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్ సీసీలు అంజయ్య భూమయ్య, నరేందర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**- సాగునీరు,విద్యుత్ అందక రైతన్నల నిరాశ - కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం**



**పెద్దపల్లి,జూలై 20(జనంసాక్షి) :** జిల్లాలో సాగునీరు,విద్యుత్ అందక రైతన్నలు తీవ్ర నిరాశలో కూరుకుపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిల్లాలోని డి-83, డి-86 కాలువల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో,అలాగే వ్యవసాయానికి సరిపడా విద్యుత్‌ను సమృద్ధిగా సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరాను కల్పించి ఆందోళనలో ఉన్న రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం,జిల్లా వైస్ ప్రెసిడెంట్ శనిగరం రమేష్,జిల్లా నాయకులు కంకణాల జ్యోతి బాసు,భూషణ్, వేణి శ్రీనివాస్ గౌడ్,తూడి రవీందర్,మనోహర్,కొమ్మిరిశెట్టి రమేష్,కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్**




**పెద్దపల్లి,జూలై 20(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరం రూమ్ నెంబర్ 105 లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.గోదావరిఖని కు చెందిన ఎం. శ్రీలత తనకు నర్సింగ్ రంగంలో విద్యా అర్హత అనుభవం ఉన్నాయని,ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ పోస్ట్ ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన గద్దం పద్మ, కోట ఉషశ్రీ తమ తల్లి పేరు మీద దూళికట్ట గ్రామ శివారు సర్వేనెంబర్ 591 లో ఉన్న ఎకరం 12 గుంటల భూమి తమ చెల్లెలు తమకు తెలియకుండా విక్రయించిందని ఆ పోలాలను తమ పేరు మీద విరాసత్ కింద చేయాలనే కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తంగళ్ళ కుమారస్వామి గ్రామపంచాయతీ కార్యాలయం మిగులు పనులు, గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు 2023 నుంచి పెండింగ్ ఉన్నాయని, ఆ నిధులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బొడ్డుపల్లి శ్యామల తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో

## 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల వినతి**



**పెద్దపల్లి,జూలై 20 (జనంసాక్షి) :** జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లవర్గల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణదాసు అశోక్ , తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని, జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య,జక్కుల సత్యనారాయణ, ఎండి జబ్బార్ ఖాన్,బాలసాని రాజయ్య, మంథని రమేష్, వీరమల్ల విద్యాసాగర్ రావు,ఆకుల రమేష్, తాటిపెల్లి శ్రీనివాస్,తిరుమల సురేష్,రంజిత్, జైపాల్, ఇబ్రహీం,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**◆ యాదవ్ నగర్ లో 20 లక్షలతో బస్తీ దవఖానకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు ◆ ఏడవ వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం**



**సుల్తానాబాద్,జూలై 20(జనంసాక్షి) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేయనున్న బస్తీ దవకానకు ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరుకాగా యాదవ నగర్ లో కౌన్సిలర్ వరప్రదీప్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. సీనియర్ కాంగ్రెస్ నేత దుగ్యాల సంతోష్ రావు,సూర్యం గజమాలతో ఎమ్మెల్యే విజయ రమణారావును ఘనంగా సత్కరించారు.బస్తి దవఖానకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సమావేశంలో విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల వైద్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి శుద్ధితో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడటం లేదని, ఎస్సారెస్పీ ద్వారా నీరు రాదని, రైతులు గమనించే ఆరుతడి పంటలపై దృష్టి సారించి సాగు చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో విచిత్రమైన మార్పులు కనిపిస్తాయని, వాతావరణం చల్లగా ఉంటూనే వేడి ప్రభావం చూపుతోందని స్పష్టం చేశారు. కేవలం రైతులు వరి పంటపైనే కాకుండా ఆరుతడి పంటల పైన సాగు చేస్తే నష్టపోకుండా ఉంటారని సూచించారు. ప్రతిపక్షాలు వర్షాలు పడకపోవడంతో రాద్ధాంతం చేస్తున్నారని అది ప్రకృతి పరమైన కారణమన్నారు. రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు అన్నారు. గత కొంతకాలంగా రైతులకు ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించి గుంట భూమి కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు.అశోక్ నగర్ సబ్ సెంటర్ నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.అంతేకాకుండా బస్సు దవకానకు కాంపౌండ్ వాల్ నిర్మాణంతోపాటు ఇతర నిర్మాణాలకు పది లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా



రావును వార్డ్ కౌన్సిలర్ వరప్రదీప్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఆరవ వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు,భాకం సాయికిరణ్, కౌన్సిలర్లు వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్,ఈర్ల స్వరూప శేఖర్, గాదాసు మంజుల రవీందర్,తొర్రికొండ ప్రభాకర్ గ రిగే శోభారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,ఎంపీడీవో దివ్యదర్శ నరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దుగ్యాల సంతోష్ రావు, రౌతు సూర్యంతోపాటు బస్తీ దవఖాన ఎమ్మెల్ హెచ్పి సింధుజ, ఏ ఎన్ఎంలు, సరస్వతి, రమాదేవి,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన ఉండాలి

**- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**



**కోనరావుపేట(జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా - కోనరావుపేట మండలంలోని సుద్దాల, మంగళపల్లి, పల్లిమక్త, నాగారం, కనగర్తి, పల్లె నిజామాబాద్ గ్రామాలలో గల పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు సోమవారం ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, ఎస్ఐఆర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవెల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ బీమా కంపెనీలకు మళ్లించొద్దు




కరీంనగర్ టౌన్, జూలై 20 (జనం సాక్షి): తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేట్ బీమా కంపెనీలకు మళ్లించకుండా సంక్షేమ పథకాలను నేరుగా వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలని సీఐటీయూ అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, జీఓ నెం.12 ద్వారా ప్రమాద, సహజ మరణం, అంగవైకల్య పథకాలను ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించి రూ.346 కోట్ల నిధులను బదిలీ చేశారని ఆరోపించారు. సీఎస్సీ హెల్త్ టెస్టుల పేరిట రూ.750 కోట్లకు పైగా ఖర్చు చేసి కార్మికుల నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. 28.50 లక్షల మంది కార్మికుల్లో 15 లక్షల మందికే కార్డులు పునరుద్ధరించి, వేలాది క్లెయిమ్‌లను పెండింగ్‌లో ఉంచారని అన్నారు. జీఓ నెం.12ను రద్దు చేసి సంక్షేమ పథకాలను తిరిగి వెల్ఫేర్ బోర్డుకే అప్పగించాలని, సహజ మరణ పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, పెండింగ్ క్లెయిమ్‌లు విడుదల చేసి రెన్యువల్ కాని కార్డులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కదిరే రమేష్, ఉపాధ్యక్షుడు పళ్ళ తిరుపతి, కోశాధికారి వట్టి జగదీష్, రాధారపు సంపత్, దొకిడి తిరుపతి, మల్లారెడ్డి, కాల్వ సంపత్‌తో పాటు పలువురు నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఇంచార్జి డీపీఆర్ఓ గా శ్రీనివాసాచారి



రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 20 (జనం సాక్షి); రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి డీపీఆర్ఓ గా శ్రీనివాసాచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీనివాసా చారి ఇంచార్జి డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. జర్నలిస్టులకు అందుబాటు లో ఉండి, ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాల వివరాలను చేరవేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు, అధికారులను సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేస్తామని, త్వరితగతిన కార్డులు జారీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.



## కరీంనగర్ లో ఘనంగా అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు

### చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, చెస్ ఆడిన యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ కల్చరల్, జూలై 20, ( జనం సాక్షి) అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లో 'విశ్వనాథ్ చెస్ అకాడమీ' ఆధ్వర్యంలో చెస్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరయ్యారు.ఈ వేడుకల సందర్భంగా యాదగిరి సునీల్ రావు అకాడమీలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన చిన్నారులతో కలిసి ఉత్సాహంగా చెస్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికాసానికి, ఏకాగ్రతకు చెస్ ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి మేధోపరమైన క్రీడల్లో కూడా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్, విశ్వనాథ్ చెస్ అకాడమీ నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారులు, చిన్నారులు , వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ప్రభావతిరెడ్డి డిమాండ్



హుజూరాబాద్, జూలై 20 (జనం సాక్షి ) : తెలంగాణ రాష్ట్రంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అన్నదాతలు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ప్రభావతిరెడ్డి మాట్లాడుతూ... సాగునీటి కొరత, ఎరువులు, విత్తనాల లభ్యత, పంటలకు గిట్టుబాటు ధర, విద్యుత్ అంతరాయం లాంటి సమస్యలతో దేశానికి వెన్నెముకైన అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువుతో రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం సాగునీరు అందించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు రైతాంగంపై ఉన్న రుణభారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన అన్ని ప్రభుత్వ సహాయ పథకాలను సకాలంలో అందించాలని అన్నారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతాంగ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యువతకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని, అండగా ఉంటామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ళు గడుస్తున్నా కె వలం 26వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. 2లక్షలకు పైగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలో కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులను కూడా చెల్లించడం లేదన్నారు. నిరుద్యోగ భృతి హామీని అటకెక్కించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నిరుద్యోగుల, విద్యార్థుల ఫీజురియంబర్స్మెంట్ సమస్యలను పరిష్కరించాలని ఓసీ జేఏసీ తరుపున ప్రభావతిరెడ్డి డిమాండ్ చేశారు. మహిళా సాధికారత, భద్రత, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని రంగాల్లోనూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

## ప్రజావాణిలో 121 దరఖాస్తులు స్వీకరణ

### అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ విక్టర్

కామారెడ్డి ప్రతినిధి జూలై 20 (జనం సాక్షి): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విక్టర్, ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను అదనపు కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల



మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆఖీ పాండు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు ఆపడం లేదంటూ కళాశాల విద్యార్థుల రాస్తారోకో

### సమస్య పరిష్కరించాలని డిమాండ్





కామారెడ్డిప్రతినిధిజూలై 20: (జనం సాక్షి): కామారెడ్డి మండలం సోమవారం రోజు లింగాయిపల్లి, కోటాలపల్లి గ్రామాలకు చెందిన కళాశాల విద్యార్థులు సోమవారం రోడ్డుపై ఆందోళన చేపట్టారు. కళాశాలలకు వెళ్లే సమయంలో రాజంపేట వైపు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు తమ గ్రామాల వద్ద ఆపడం లేదని విద్యార్థులు ఆరోపించారు. దీంతో ప్రతిరోజూ సమయానికి కళాశాలకు చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బస్సులు నిలపకపోవడంతో విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంటూ, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ తక్షణమే పరిష్కరించి, లింగాయిపల్లి, కోటాలపల్లి గ్రామాల వద్ద అన్ని కళాశాల సమయాల్లో బస్సులు తప్పనిసరిగా ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల నిరసనతో కొద్దిసేపు రహదారిపై ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఆందోళనలో పాల్గొని, తమ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు కూడా విద్యార్థుల డిమాండ్‌కు మద్దతు తెలుపుతూ, గ్రామాల వద్ద బస్సులు నిలిపేలా ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన పార్టీ నాయకులు




సిరికొండ, జూలై 20 (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రశ్నించిన భారతీయ జనతా పార్టీ నాయకులను సిరికొండ మండల కేంద్రంలో అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా ప్రకటించినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ నాయకులపైనే పోలీసులు చర్యలు తీసుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, సిరికొండ మండల అధ్యక్షుడు గుర్రం సంజీవ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ధర్పల్లి బాబూరావు, మలోత్ రాజేందర్, మండల అధికార ప్రతినిధి రంజిత్ రెడ్డి, బీజేపీ నాయకుడు కనగందుల గోపీని అక్రమంగా అరెస్టు చేసినట్లు తెలిపారు.ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరం కాదని, ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టులతో అణచివేయాలనే ప్రయత్నం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలను పక్కనపెట్టి ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించాలని, అలాగే అక్రమంగా అరెస్టు చేసిన బీజేపీ నాయకులను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది.



## జగదాంబ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేసిన ఏఎస్ఐ సేవాలాల్ నాయక్

### సొంత గ్రామ పాఠశాల విద్యార్థుల పట్ల సామాజిక బాధ్యత చాటుకున్న సేవాలాల్ నాయక్

**సిరికొండ , జూలై 20 (జనం సాక్షి):**
జగదాంబ తండా గ్రామానికి చెందిన ఏఎస్ఐ సేవాలాల్ నాయక్ తన సొంత గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పట్ల సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల కొరత ఉందని తెలుసుకున్న వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిని సంప్రదించి, తన వంతు సహాయంగా ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాలవత్ సుగుణ చేతుల మీదుగా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. అనంతరం ఏఎస్ఐ సేవాలాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలవత్ సుగుణ, ఉపసర్పంచ్ గణేష్ నాయక్, గ్రామ పెద్దలు గంగారం, నీలా బాయి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, జిల్లా యువ కాంగ్రెస్ నాయకుడు రవి నాయక్ ఏఎస్ఐ సేవాలాల్ నాయక్ చేసిన సేవలను అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమానికి సహకరిస్తున్న సేవాలాల్ నాయక్ సేవలు ఆదర్శ ప్రాయం అని కొనియాడారు.

## సహ విద్యార్థి అంత్యక్రియల్లో ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్

**ఆర్మూర్,జూలై 20 (జనంసాక్షి):**



ఆర్మూర్ పట్టణానికి చెందిన దినేష్ అకాల మరణం చెందడంతో ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ సోమవారం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సహ విద్యార్థిగా,పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న దినేష్ తమ మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రమర్శించి సంతాపాన్ని తెలియజేశారు. మిత్రుడి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ధీమాను అందించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు నూకల శేఖర్,అర్గుల్ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హౌస్ అరెస్ట్..

### అంకాపూర్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసు యంత్రాంగం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 20 జనంసాక్షి**
అంకాపూర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు బయలుదేరిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాను సోమవారం పోలీసులు ఇంటి వద్దే అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అనవసర వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. గత రెండున్నర సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందించిన నిధులు, అభివృద్ధి కార్యక్రమాలపై తాము ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించే ధైర్యం కాంగ్రెస్ నాయకత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని, మరోవైపు ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను నిరాశకు గురి చేస్తోందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వైఖరితో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకులను అడ్డుకోవడం, హౌస్ అరెస్టులు చేయడం అప్రజా స్వామిక చర్య అని ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడానికి బీజేపీ సిద్ధంగా ఉంటే, దానిని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెళ్తుండగా ఎక్కడికక్కడ వారిని అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ప్రభుత్వ అసహన వైఖరికి నిదర్శనమని అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు.

## అటవీ భూముల కూల్చివేతలు ఆపాలి

### కలెక్టరేట్ ఎదుట తండావాసుల ధర్నా

**కామారెడ్డి, జూలై 20 (జనం సాక్షి)**



రాజంపేటమండలం షేర్ శంకర్ తండాలో అటవీ భూముల వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తండాకు చెందిన సుమారు 20 కుటుంబాల భూములు, ఇళ్లను అటవీశాఖ అధికారులు ఆక్రమణ పేరుతో కూల్చివేస్తున్నారని బాధితులు ఆరోపించారు. 2005లో ప్రభుత్వం తమకు ఈ భూములను కేటాయించిందని, అందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తండా వాసులు తెలిపారు. అయినప్పటికీ అటవీశాఖ అధికారులు తమపై అక్రమ కేసులు నమోదు చేస్తూ, భూములను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ బాధిత కుటుంబాలు సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలని, తమపై నమోదు చేసిన కేసులను రద్దు చేసి, ప్రభుత్వ కేటాయింపుల ప్రకారం తమ భూములపై హక్కులను కాపాడాలని కోరారు. తండావాసుల వినతిపై అధికారులు చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం




## రాష్ట్ర భట్రాజు మహిళా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పద్మజ ఎన్నిక

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 20(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం మహిళా కార్యవర్గ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన శ్రీమతి పద్మజ ఆనంద్ కుమార్ రాజు రాష్ట్రస్థాయి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఘన విజయం సాధించారు. హైదరాబాద్‌లోని నటరాజు సంఘ భవనంలో జూలై 19, 2026న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం మహిళా కార్యవర్గ ఎన్నికలు 2026?2029 కాలానికి నిర్వహించగా, రాష్ట్రంలోని 33 జిల్లాల మహిళా సంఘం కమిటీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవికి పోటీ చేసిన శ్రీమతి పద్మజ ఆనంద్ కుమార్ రాజు మంచి మెజారిటీతో విజయం సాధించారు. ప్రస్తుతం ఆమె కామారెడ్డి జిల్లా భట్రాజు మహిళా కమిటీ అధ్యక్షురాలిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల భట్రాజు సంఘం నాయకులు, సభ్యులు ఆమెను ఘనంగా అభినందించారు. మహిళా సంఘ అభివృద్ధి కోసం ఆమె అందిస్తున్న సేవలకు ఇది తగిన గుర్తింపు అని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో భట్రాజు మహిళల సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతం కోసం పద్మజ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే గుణపాఠం చెప్తాం..

### - సీఎం, మహేష్ కుమార్ గౌడ్ ను విమర్శిస్తే ప్రతి దాడులు తప్పవు..

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వినయ్ రెడ్డి..



ఆర్మూర్, జూలై 20: ప్రజలను,యువతను రెచ్చగొట్టేలా ఇష్టారీతిన ప్రసంగాలు చేస్తే ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్తామని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఆర్మూర్ పట్టణంలోని వారి నివాస గృహం వద్ద పోలీసులు గృహ నిర్బంధం చేయడంతో మీడియాతో మాట్లాడారు. శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గ్రామానికి 10 ఇండ్లు నిర్మిస్తానని, రూపాయికే వైద్యం అందిస్తానని, ఏడాదికి యువతకు 5000 ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి మోసం చేశాడని ధ్వజమెత్తారు. రెండున్నర సంవత్సరాలు దాటిన ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల షోరూమ్ ల నుంచి స్కూటీలను ఎత్తుకెళ్లాలని, చోరీలు చేయాలని రాకేష్ రెడ్డి పిలుపునిచ్చి యువతను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఇక నుంచి విమర్శిస్తే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. ఒక్క చలో అంకాపూర్ పిలుపుతో లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తన తీరు మార్చుకోవాలని లేని ఎడల రానున్న రోజుల్లో మరింత దిగ్బంధం చేస్తామన్నారు. ఆర్మూర్ నియోజకవర్గానికి ఇప్పటివరకు ఎంపీ అరవింద్ కోటి రూపాయల నిధులు మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. విమర్శలు చేయడం తప్ప ఎంపీతో ఏమి సాధ్యం కాదన్నారు. ఈ సమావేశంలో పిసిసి మాజీ కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ పండిత్ వినీత పవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాగౌడ్, మాజీ కౌన్సిలర్ కొంత మురళి,నాయకులు సాయినాథ్ గౌడ్ మారుతి రెడ్డి,చిన్నారెడ్డి,సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఒరవడి నేర్చుకునుటకే శిక్షణ : ఎంపీడీవో

**పెద్ద కొడప్గల్ జూలై 20 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంఈఓ ప్రవీణ్ కుమార్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యారంగంలో నూతన ఒరవడికలను ఉపాధ్యాయులు నేర్చుకోవడానికి శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఎంపీడీవో అన్నారు. మూడు రోజులపాటు శిక్షణ కొనసాగనున్నట్లు విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఈఎన్ టీ డాక్టర్ ను సన్మానించిన సహ చట్టం నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 20 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చెవి,ముక్కు గొంతు. స్పెషల్ డాక్టర్ బండారి భరద్వాజ్ ని సన్మానించిన సమాచారకు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు సోమవారం రోజున కామారెడ్డి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ బండారి భరద్వాజ్ ఎం.బి.బి.ఎస్., ఎం.డి. చెవి ముక్కు గొంతు స్పెషలిస్ట్ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యుడు డి. రామచందర్ కు ముక్కు తో బాధపడుతూ శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది ఉన్న పేషెంట్ ను చికిత్స చేసి ఆపరేషన్ ద్వారా కేవలం ఒక్క రోజులోనే ప్రత్యేక చేసి సరికొత్త విధానంతో శస్త్రచికిత్స చేసి న ఘనత డాక్టర్ భరద్వాజ్ కి దక్కిందని తెలియజేస్తూ..., కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలోని అనేకమంది పేద ప్రజలకు, చెవి ముక్కు గొంతుతో బాధపడుతున్న రోగులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తరఫున కామారెడ్డి జిల్లా ప్రతినిధులు, రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. రాజన్న కామారెడ్డి జిల్లా సలహాదారు టి. రామచందర్ మహిళా జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా ప్రతినిధులు ఎం సుధాకర్, రాజు,ప్రదీప్ కుమార్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో 121 దరఖాస్తులు స్వీకరణ

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ విక్టర్**

**కామారెడ్డి ప్రతినిధి జులై 20 (జనంసాక్షి)**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విక్టర్. ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను అదనపు కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆఖీూ పాండు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్-నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించిన ఏఈవో రవికుమార్

**సదాశివనగర్,జులై20 (జనంసాక్షి):**

అన్నాసాగర్ గ్రామంలో రైతులకు ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి రవికుమార్ మాట్లాడుతూ.. ఎల్-నినో ప్రభావంతో రాబోయే మూడు సీజన్లలో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేసే పంటలు, పప్పుదినుసులు, నూనెగింజల పంటలు, అలాగే కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. వర్షాధార వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పంటల ఎంపిక ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో అన్నాసాగర్ గ్రామ సర్పంచ్, రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో విద్యుత్ కోతలపై ఆర్ డి ఓ గారికి వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్

**కామారెడ్డి ప్రతినిధి జులై 20 (జనంసాక్షి):**

ఎల్లారెడ్డి గత వారం రోజులుగా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో కొనసాగుతున్న తరచూ విద్యుత్ కోతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని కోరుతూ ఎల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్సో మవారం ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఖీణూ) ప్రభాకర్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరంతర విద్యుత్ అంతరాయాల వల్ల విద్యార్థులు, వృద్ధులు, వ్యాపారులు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల విద్యుత్ కోతల వల్ల ఏర్పడిన ఉక్కపోత కారణంగా ఎల్లారెడ్డికి చెందిన ఒక క్యాన్సర్ రోగి మృతి చెందిన సంఘటన ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఖీణూ ప్రభాకర్ గారు సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## ఆత్మహత్యాయత్నానికి వెళ్లిన వ్యక్తిని 10 నిమిషాల్లో కాపాడిన కామారెడ్డి పోలీసులు



**కామారెడ్డిజిల్లా ప్రతినిధిజులై 20 (జనం సాక్షి)**

కామారెడ్డిలో ఆత్మహత్యకు వెళ్లిన ఓ వ్యక్తిని పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి కేవలం 10 నిమిషాల్లో సురక్షితంగా రక్షించారు. కుటుంబ సభ్యులకు వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోవడంతో వారు వెంటనే డయల్ 100కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే కానిస్టేబుల్ అరుణ్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం వేగంగా గాలింపు చర్యలు చేపట్టి రైల్వే ట్రాక్‌పై ఉన్న వ్యక్తిని గుర్తించి ఎలాంటి ప్రమాదం జరగకముందే సురక్షితంగా బయటకు తీసుకువచ్చింది. అనంతరం అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించి అవసరమైన కౌన్సెలింగ్ అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "ఏ సమస్యకైనా ఆత్మహత్య పరిష్కారం కాదు. కష్టసమయంలో ఒంటరిగా బాధపడ కుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదిం చాలి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలి. ప్రతి ప్రాణం అమూల్యమైనదే" అని పేర్కొన్నారు.

## భీంగల్ మండల బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

**ప్రజాస్వామ్యంపై దాడి : భీమ్‌గల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్**

**భీంగల్ టౌన్,జులై 20 (జనం సాక్షి)**




ఆర్మూర్ బీజేపీ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగంగా ప్రకటించిన నేపథ్యంలో, పైడి రాకేష్ రెడ్డి శాంతియుతంగా తన నివాసంలోనే ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయించడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని భీమ్‌గల్ మండల బీజేపీ అధ్యక్షులు ఆరే రవీందర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన సవాళ్లపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, ఎలాంటి తప్పు చేయని బీజేపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని పోలీసులను ఉపయోగించి ముందస్తు అరెస్టులు చేయించడం రాజకీయ కక్షసాధింపుకకు నిదర్శనమని విమర్శించారు.ఈ ముందస్తు అరెస్టులలో బీజేపీ అధ్యక్షుడు ఆరే రవీందర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యోగేశ్వర నర్సయ్య, భీమ్‌గల్ టౌన్ అధ్యక్షుడు కనికరం మధు,విశ్వ హిందూ పరిషత్ నాయకుడు బోనికె రజనీకాంత్ లను ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లో ఉంచడం అత్యంత ఖండనీయమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును పోలీసుల ద్వారా అణచివేయాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.రాజకీయ ప్రత్యర్థులను పోలీసుల ద్వారా భయపెట్టాలని ప్రయత్నించడం వల్ల బీజేపీ నాయకులు వెనక్కి తగ్గరని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆరే రవీందర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే రాజకీయ కక్షసాధింపు చర్యలను విరమించుకుని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని, పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యుత్ శాఖ మండల అధికారి బాధ్యత స్వీకరణ..

**త్వరలోనే విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తా: శ్రీనివాస్**

**పెద్ద కొడప్గల్ జులై 20 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల విద్యుత్ శాఖ అధికారిగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ శాఖకు మండల అధికారి లేకపోవడంతో రైతులు, మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక మార్లు ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు విద్యుత్ సమస్యను తెలుపగా ఎట్టికేలకు ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ మండల అధికారిని కేటాయించింది. ఏఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.



## అంకాపూర్ గ్రామాన్ని కలుషితం చేయొద్దు గ్రామ సర్పంచ్ దేవేందర్ రెడ్డి

**ఆర్మూర్,జులై 20(జనంసాక్షి):**



అంకాపూర్ గ్రామంలో రాజకీయ అలజడులు సృష్టించొద్దని కాంగ్రెస్,బిజెపి పార్టీలకు గ్రామ సర్పంచ్ దేవేందర్ రెడ్డి కోరారు. రాజకీయాలు కేవలం గతంలో ఎన్నికల వరకే పరిమితమయ్యేవి అన్నారు.పార్టీల వారీగా రెచ్చగొట్టే చర్యలు ప్రయత్నం మానుకోవాలన్నారు. అంకాపూర్ ప్రజలు అభివృద్ధి కోసం పాటుపడే నాయకులను ప్రోత్సహించి అవకాశం ఇస్తారన్నారు.ప్రజలకు కావలసిన అవసరాలు,కనీస సౌకర్యాలను గుర్తించి అభివృద్ధి దిశగా సాగాలన్నారు.రాజకీయ కుట్రలకు, కుతంత్రాలకు అంకాపూర్ గ్రామం వేదిక కావద్దని హితవు పలికారు.రాజకీయ వేదికలు ఏర్పరచుకొని పోటాపోటీలు చూసుకోవాలని,అంకాపూర్ గ్రామాన్ని కలుషితం చేయొద్దని చెప్పారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**చొప్పదండి, జూలై 20( జనం సాక్షి ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ప్రతీ ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందువలనే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత ఎప్పుడూ పల్లెల ప్రగతి పైనే ఉంటుందని, నియోజక వర్గంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు . గుమ్లాపూర్ గ్రామంలో మొదలు పెట్టిన ా కాలువల నిర్మాణం వేగంగా



జరుగుతున్నాయని త్వరలోనే గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లెగ్రామాల ప్రజల చిరకాల వాంఛ త్వరలోనే తీరబోతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ పాలక వర్గం, చొప్పదండి మున్సిపల్ పాలక వర్గం, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,గ్రామ నాయకులు మండల లక్ష్మయ్య, గణపతి రెడ్డి, మండల మునిందర్, లింగాల శంకర్ ,మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండో చైర్మన్ గా ఇప్ప శ్రీనివాసరెడ్డి

**చొప్పదండి, జూలై 20 (జనంసాక్షి):**



చొప్పదండి సింగిల్ విండో(ఫ్యాక్స్) చైర్మన్? గా చొప్పదండి మండలం కాట్నపల్లికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ అగ్రికల్చర్ అండ్ కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డితో పాటు సభ్యులుగా లింగంపల్లి దేవదాస్, గంకిడి క్రిష్ణారెడ్డి, చొక్కాల కనుకయ్య, గాండ్ల రాజయ్య, కుర్ర రాజయ్య, భక్తు లక్ష్మి, పెద్దిరెడ్డి గణపతి రెడ్డి, పూదరి సత్యం, మారు తిరుపతి రెడ్డి, తాళ్లపల్లి పద్మ, కొట్టె చంద్రయ్య, నిజానపురం చందు నియామకమయ్యారు. తమ నియమాకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో చొప్పదండి సొసైటీని మరింత అభివృద్ధి చేస్తామని వారు పేర్కొన్నారు.



# ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి
## కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 20 (జనంసాక్షి);**
ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కాగా ప్రజావాణి మొత్తం 175 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాల్లోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కి 6, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 4 ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి.ఇట్టి ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు,ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# అంబరిపేట పేకాట రాయుల్ల అరెస్ట్

**కథలాపూర్, జులై 20(జనం సాక్షి )**
కథలాపూర్ మండలంలోని అంబారుపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకొని పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి 25000/- రూపాయలు, 5 బైకులు మరియు 3 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేసినారు.

# ప్రభుత్వ విప్ కు గజమాలతో ఘన సన్మానం

**సుల్తానాబాద్,జూలై 20(జనంసాక్షి) :**
వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణరావుకు,సుగ్లాంపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత దుగ్యాల సంతోషరావు, రౌతు సూర్యం,కౌన్సిలర్ వర ప్రదీప్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు.



# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## ఇల్లంతకుంట ఎస్సై అశోక్



**ఇల్లంతకుంట జులై 20(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం రోజున డ్రగ్స్, సైబర్ నేరాలపై ఎస్సై అశోక్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో, మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులే కీలకమని, డ్రగ్స్, సైబర్ నేరాల పై, పొక్స్ చట్టంపై అవగాహన కల్పించారు. వాటి వాడటం వల్ల ఎదురయ్యే సమస్యలు వివరించారు.అనుమానస్పద సమాచారం ఉంటే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ప్రిన్సిపాల్ దేవరాజం అధ్యక్షత వహించిగా అధ్యాపకులు నయీమోద్దీన్, మల్లా రెడ్డి, శ్రీనివాస్, కిషోర్, లక్ష్మణ్, శంకర్, విజయ, దేవరాజం మాట్లాడుతూ ఇలాంటి అవగాహన విద్యార్థులకు ఎంత ఉపయోగ పడుతుంది అని అన్నారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి టాటా ఏఐప
## నుంచి రూ.4.5 కోట్ల బీమా క్లెయిమ్

**కరీంనగర్ టౌన్, జూలై 20, (జనంసాక్షి)**




రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కరీంనగర్‌కు చెందిన పొన్నం శ్రీకాంత్ కుటుంబానికి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.4.5 కోట్ల భారీ బీమా పరిహారాన్ని అందజేసింది. శ్రీకాంత్ తల్లి, నామినీ అయిన పొన్నం విజయకు సంస్థ క్లస్టర్ హెడ్ వి. వినోద్, ఇతర ప్రతినిధులు చెక్కును అందించారు.ఈ సందర్భంగా కరీంనగర్ క్లస్టర్ హెడ్ వి. వినోద్, బ్రాంచ్ మేనేజర్ కే. వీరస్వామి మాట్లాడుతూ, పొన్నం శ్రీకాంత్ 2024 నవంబర్‌లో ఏటా రూ.70 వేల ప్రీమియంతో టాటా ఏఐఏలో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారని తెలిపారు. అనంతరం 2025 డిసెంబర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందగా, క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి కుటుంబానికి రూ.4.5 కోట్ల బీమా మొత్తాన్ని అందజేసినట్లు చెప్పారు.అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా టర్మ్ ఇన్సూరెన్స్ కీలక రక్షణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. తక్కువ ప్రీమియంతో అధిక బీమా రక్షణ లభించే ఇలాంటి పాలసీలను ప్రతి కుటుంబం తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా బీమా రక్షణ కల్పించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వినోద్, వీరస్వామి, పొన్ననీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు నమోదు చేసుకోవాలి
## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనంసాక్షి గంగాధర మండలం:**
సర్ తోనే ఓటరుగా గుర్తింపు ఉంటుందని సర్ ఫారాన్ని సమర్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఓటర్లకు సూచించారు.సోమవారం మధురానగర్ లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ తోనే ఓటర్ గా గుర్తింపు పొందుతారని సర్ ప్రక్రియకు బిఎల్వోలకు సహకరించాలని సకాలంలో ఎన్యూమరేషన్ ఫారాలను నింపి బిఎల్వోలకు సమర్పించాలని సూచించారు చొప్పదండి నియోజకవర్గంలో ఇప్పటికే 80 శాతం సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు సర్ ప్రక్రియలో పాల్గొని ప్రజలకు బిఎల్ఓ లకు సహకరించాలని సూచించారు. మరణించిన వారి ఓటును మరియు రెండు ప్రాంతాలలో ఉన్న ఓట్లను తొలగించడానికి సర్ ప్రక్రియ ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు సహకరించి సర్ ప్రక్రియను విజయవంతం



చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దమ్మని రాము,తహసీల్దార్ రజిత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య,గునుకొండ బాబు,సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్, దాసరి శంకరయ్య,లింగాల లింగయ్య,పడాల రాజన్న.మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై కృషి, యువకుల చేరిక

# ఓటు హక్కు కీలకం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు**

**సిరిసిల్ల టౌన్ జులై 20 (జనంసాక్షి)**
సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం కోసం



నూతన వార్డు అధ్యక్షుల నియామక ప్రక్రియను ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సూరదేవరాజులు తెలిపారు. సిరిసిల్లలోని పలు వార్డుల్లో ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన వద్నాల శ్రీనివాస్ నాయకత్వంలో కొంతమంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ సూర దేవరాజులు మాట్లాడుతూ ఓటు హక్కు మనకెంతో కీలకమని బి,ఎల్, ఓ ఇచ్చిన ఫాంను నింపి అధికారులకు ఇచ్చి సరిగా ఉందో లేదో తెలుసుకోవాలని ఫాం నింపి ఇవ్వనివారు గడువులోగా నింపి ఇవ్వాలని, లేకుంటే ఓటు పోయే ప్రమాదం ఉందని అన్నారు. పట్టణంలోని పలు వార్డులలో నూతన అధ్యక్ష పదవుల కొరకు ఆయా వార్డు నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ సంస్థాగత బలోపేతానికి శ్రమించే నాయకులకు, కార్యకర్తలకే వార్డు అధ్యక్షులుగా అవకాశం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజల్లో పార్టీ పట్ల మరింత మద్దతును కూడగట్టడం అర్హులైన నాయకులకు ఆయా వార్డుల బాధ్యతలు అప్పగించనున్నట్లు వెల్లడించారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, సామల రోజా, వేముల దామోదర్, మేకల కమలాకర్, కుడికాల రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లంతకుంట మండలంలో డబుల్ బేడ్ రూమ్ ల పనులు పూర్తీ చేయాలని ఎంపీడీఓ కార్యలయం ముందు నిరసన చేసిన యువజన సంఘాల నాయకులు

**ఇల్లంతకుంట జులై 20(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో 40డబుల్ బేడ్ రూమ్లు గత ప్రభుత్వము నిర్మించినది. కానీ వాటిలో నీళ్లు, డ్రైనేజీ , సెప్టిక్ ట్యాంకు సదుపాయాలు లేవు , తలుపులు,కిటికీలు పనులు పూర్తి కాకున్నా వాటినీ నలభై కుటుంబాలకు పట్టా ప్రొసీడింగ్స్ గత ఏడాది కాలం లో ఇచ్చారు కానీ ఇప్పటి వరకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఆ పెద కుటుంబాలు కిరాయి ఇండ్లలో వుంటూ అద్దె చెల్లించలేక ఇబ్బందిపడుతున్నారు, ఐనను స్థానికఎమ్మెల్యే మండలానికి వచ్చి వెళ్తున్నపుడు కుడా ఎదురుగా కనిపించే అసంపూర్తి డబుల్ బేడ్ రూమ్లు కనిపించడం లేదా డబుల్ బేడ్ రూమ్లకు నిదులు కేటాయించి బాగుచేయలేరా ఎంఎల్ఏ అంటూ ఎంపీడీవో ఆఫీస్ ముందు నేలపై కూర్చొని నినాదాలతో నిరసన చేశామన్నారు, పట్టాలు పంపిణీ చెసి పది మాసాలు గడుస్తున్నా గృహ ప్రవేశాలకు, లేక పాయే వెంటనే డబుల్ బేడ్ రూమ్ లకు నిదులు ఇచ్చి పూర్తి పనులు చేపించి 30 రోజులలో శ్రావణ మాసంలో లబ్దిదారులను గృహ ప్రవేశాలు కల్పించాలని మీ ద్వారా ఎంఎల్ఏను డిమాండ్ చేస్తున్నామని ఎంపీడీఓ కు లేఖను అందించామన్నారు, ఈ నిరసన కార్యక్రమంలో భేంద్రం తిరుపతి రెడ్డి మండల యువజన సంఘాల అధ్యక్షులు, నాయకులు బొల్లారం. ప్రసన్న కుమార్, బొల్లం.రాంసగర్ , అంతగిరి.అనిల్, భూమల్ల. ప్రశాంత్, ఎల్లేని.శ్రీనివాస్, రొండ్ల.కరుణాకర్ రెడ్డి, గుగ్గిళ్ల.అంజనేయులు, చిట్యాల.శ్రీనివాస్, దుది.శ్రీనివాస్ , కేశవేని.భూమేష్, ఉప్పులేటి. ప్రశాంత్, ఓరుగంటి.చింటూ, కొట్టేపెల్లి.చందు , గొర్రె.శ్రీనివాస్, బిగుళ్ళ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ జాప్యంపై గళమెత్తిన జర్నలిస్టులు

**❍'చలో కలెక్టరేట్' విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే హెచ్-143 పిలుపు**

**❍ఇల్లంతకుంటలో సభ్యత్వ నమోదు - జిల్లా వ్యాప్తంగా ఐక్యతకు నాంది.జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా**



**ఇల్లంతకుంట జులై 20(జనంసాక్షి )**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఉద్యమ కార్యాచరణను మరింత వేగవంతం చేసింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంలో జరుగుతున్న జాప్యంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ నెల 21వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఇల్లంతకుంట మండల ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ ఆలస్యం కావడంతో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యతే బలమని, సంఘం చేపట్టే ఉద్యమాలకు ప్రతి పాత్రికేయుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పరుశురాం, జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రసూల్, జిల్లా కమిటీ సభ్యుడు కమటాల విజయ్, వేములవాడ ప్రధాన కార్యదర్శి అలీ, సీనియర్ పాత్రికేయుడు మోహన్ పర్శరాముతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఒకవైపు సంఘాన్ని బలోపేతం చేస్తూనే, మరోవైపు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ఇల్లంతకుంటలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం, వెంటనే చేపట్టనున్న "చలో కలెక్టరేట్" పిలుపు జిల్లాలో జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసే చర్యగా భావించవచ్చు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కావాలని జర్నలిస్టుల నుంచి వస్తున్న డిమాండ్‌కు ఈ నిరసన కార్యక్రమం కీలక వేదికగా మారే అవకాశం ఉంది.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వప్న స్వదేశ్ చేయూత

**బోయినపల్లి, జూలై 20 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వప్న స్వదేశ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నోట్‌బుక్స్, స్టేషనరీ, స్లేట్లు, పౌచ్‌లను ఉచితంగా




పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కన్నం మధు మాట్లాడుతూ, స్వప్న స్వదేశ్ సంస్థ గ్రామంలో ఇప్పటికే మహిళల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తోందని, ఇప్పుడు విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ స్వప్నరావుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుడు మధుకర్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. సంస్థ సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాధికతో పాటు స్వప్న స్వదేశ్ సంస్థ వాలంటీర్లు వేణు, సౌజన్య, వనజ రెడ్డి, స్నేహ, కావ్య, మనీష తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే 'ఇందిరమ్మ' ఇళ్లు కేటాయించాలి

**బోయిన్‌పల్లి, జూలై 20 (జనం సాక్షి)**
రత్నంపేట గ్రామంలో రెండో విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిజమైన నిరుపేదలకు, భూమి లేని వారికే కేటాయించాలని కోరుతూ సోమవారం గ్రామ ప్రజలు స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రెండో



విడతలో భాగంగా నాలుగు ఇళ్లు మంజూరయ్యాయని, అయితే గతంలో సర్పంచ్ ప్రకటించిన నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని వారికి వీటిని కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎంపిక చేసిన ఇద్దరు వ్యక్తులకు ఎకరం నుండి రెండెకరాల వరకు భూమి ఉందని, గ్రామ సభలు నిర్వహించకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో అత్యంత నిరుపేదలైన ఎదురుట్ల మల్లవ్వ, గర్వందుల లక్ష్మి, కడకుంట్ల అనూష, ఓదెల భాగ్య, కొండం ఈశ్వరమ్మ, లింగంపల్లి పార్వతి, కడకుంట్ల మనీషా, ఎలుగుర్తి సతీష్ వంటి అర్హులను పరిశీలించి, వారిలో నలుగురికి ఈ ఇళ్లను మంజూరు చేసి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకున్నారు.



## మృతుని కుటుంబానికి రూ.20,600 ఆర్థిక సహాయం

**ఇల్లంతకుంట(జనంసాక్షి):**
మండల కేంద్రానికి చెందిన కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా, ఆయన కుటుంబానికి పదో తరగతి (ఎస్ఎస్సి ) బ్యాచ్ మిత్రులు అండగా నిలిచారు. మృతుడి కుటుంబానికి రూ.20,600 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. వారి సేవాభావాన్ని పలువురు అభినందించారు.

## మానాల బడిలో బోరు మరమ్మతులు..

రుద్రంగి జులై 20( జనం సాక్షి)
రుద్రంగి మండలం మానాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. బడి ఆవరణలోని బోరు మోటార్ కొంతకాలంగా పనిచేయకపోవడంతో విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన మానాల గ్రామ పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించింది. సర్పంచ్ బుర్ర శంకర్,వార్డు సభ్యుడు లక్కాకుల రమేష్ దగ్గరుండి మరమ్మతు పనులు చేయించి. విద్యార్థులకు నీటి సమస్య తొలగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



మెట్ పల్లి, జూలై 20(జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ – కళాశాల విద్యా కమిషనర్ ( సీసీఈ) శ్రీమతి అల్లంరాజు, దేవసేన, మల్టీ జోన్ – ఎ.జాయింట్ డైరెక్టర్ (జేడీ) ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్ లు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న నాలుగు పోస్టులలో అతిథి అధ్యాపకుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని,ఈ నెల 23 వ తేదీ లోపు తమ దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో సమర్పించాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు. సోమవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కళాశాలలో తెలుగు, రాజనీతి శాస్త్రం, వాణిజ్య శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ లలో పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఆ పోస్టులలో అతిథి అధ్యాపకులను నియమించడానికి ఈ నెల 23 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు అర్హత గల అభ్యర్థులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ఆయన వివరించారు.కాగా సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీ.జీ)తో పాటు యూ జీ సీ నెట్,సెట్,పీహెచ్.డి వంటి అర్హతలు గల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.దరఖాస్తుతో పాటు తమ బయోడేటా మరియు అర్హత,అనుభవం వంటి అన్ని సర్టిఫికెట్ల "జిరాక్స్ కాపీల సెట్"ను విధిగా సమర్పించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 24 వ తేదీన అనగా శుక్రవారం రోజున అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా జగిత్యాల పట్టణంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ & పీ.జీ కళాశాలలో ఉదయం 10 గంటలకు విధిగా హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు దారులు ఆలస్యంగా వస్తే మాత్రం వారి దరఖాస్తులను పరిశీ లించడం జరగదన్నారు. ఇంకా ఇతర వివరాల కోసం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అభ్యర్థులకు సూచించారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ఓడీ ఏ.మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రహరీగోడ నిర్మాణాన్ని నిలిపివేయాలని ప్రజావాణిలో ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన పోచారం గ్రామస్తులు

ఎడపల్లి, జూలై 18 ( జనంసాక్షి) :
తమ గ్రామంలోని పశువులు మేసేందుకు అనువుగా ఉన్న స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేసి ప్రహరీ గోడ నిర్మాణం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం బోధన్ ఆర్డీవో విజయ కుమారికి ప్రజావాణిలో ఎడపల్లి మండలం పోచారం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పోచారం సర్పంచ్ నీ రెడీ జ్యోతి రవికుమార్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుండి పోచారం గ్రామస్తులకు చెందిన పశువులు ప్రభుత్వ స్థలంలో మేతను మేయడం జరుగుతుందని అయితే కొంతమంది ఆక్రమణదారులు ఆ స్థలానికి అడ్డంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడంతో పశువులతో పాటు గ్రామస్తులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల ప్రహరీ గోడ నిర్మాణాన్ని నిలిపివేసి నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడీ జ్యోతి రవికుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాజన్న గంగారం, కోశాధికారి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ సంతోష్, జక్కు సాయన్న, చిన్న లక్ష్మయ్య, సాకలి పోశెట్టి, ఎస్ కే రజాక్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ లచ్చయ్య దశ దినకర్మలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచులు

ముస్తాబాద్ జూలై 20 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం, చిప్పలపల్లి సర్పంచ్ మాశెట్టి లచ్చయ్య దశదినకర్మ లో పాల్గొన్న ముస్తాబాద్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ముస్తాబాద్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, ముస్తాబాద్ నీద గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, చీకోడ్ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తాడేవు ఎల్లం,పడిగే ఆంజనేయులు, దోనుకుల కర్ణకర్, కొమ్మెట రాజమల్లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు వివిధ పార్టీ నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని ఎడపల్లిలో గ్రామ దేవతలకు జలాభిషేకం



ఎడపల్లి, జూలై 20 ( జనంసాక్షి ) :
ఎడపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా వర్షాల కోసం చేస్తున్న పూజలు సోమవారం గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించడంతో ముగిసాయి. గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన సప్తాహ 24 గంటల పాటు కొనసాగి జలాభిషేకం అనంతరం విరమించారు. అడేపల్లి శ్రీరామ మఠం వ్యవస్థాపకులు జయరాం మహారాజ్ గ్రామ పురోహితులు సాంబ మహారాజ్ ల మంత్రోచ్ఛారణల మధ్య గ్రామస్తులు సమిష్టిగా శ్రీ రామనామం జపిస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందగట్ల అంబయ్య, గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోల మల్లారెడ్డి, ప్రతినిధులు బంజ కామప్ప, కరణం శంకర్ రావు, జనగం మోహన్ రెడ్డి, కట్కం పెద్ద సాయిలు, కల రాజేశ్వర్, నాయుడు పోతన్న, మాణిక్ ఎల్లయ్య యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, గుంజరి రెడ్డి, న్యావనంది సుభాష్, న్యావనంది గోపాల్, కంజర్ వినాయక్ రాజు, కంజర్ రామకృష్ణ, దూస గంగాధర్, రాజిరెడ్డి, జోగ్గరి మోహన్, గంగారెడ్డి, పేట గంగాధర్, దేరడి అబ్బ రెడ్డి, కంజర్ నాని, కట్కం సుధాకర్, వార్డు మెంబర్ కట్కం అరుణ్, మాణిక్యం, జక్కులి నగేష్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయులసమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు టీఎస్ యుటిఎఫ్ డిమాండ్..

జగిత్యాల బ్యూరో జూలై 20(జనం సాక్షి)
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సమగ్ర శిక్ష ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సోమ వారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు ముఖ్యమంత్రికి పంపడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శి తిరుక్కోవేల శ్యాంసుందర్,అంబటి భూమేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు,కేజీబీవీ, యుఆర్ఎస్ ఉపాధ్యాయుల సమస్యలైన సర్వీస్ రెగ్యులర్ చేయడం, హెల్త్ కార్డు మంజూరి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన సెలవుల మంజూరి, కేర్ టెకర్ల నియామకం, పి ఆర్ సి మంజూరు తదితర సమస్యలపై వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని ఈనెల 23 వరకు పోస్ట్ కార్డు ఉద్యమం రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు ఆనంద రెడ్డి, అంజయ్య,రవి,శివ, శిరీష, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఆధార్ సేవలు వినియోగించుకోండి ఎంఈవో రామకృష్ణ

రుద్రంగి జూలై 20 (జనం సాక్షి)
రుద్రంగి మండలం మానాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆధార్ నమోదు, సవరణ సేవలు అందుబాటులో ఉన్నాయని ఎంఈవో రామకృష్ణ తెలిపారు.ఆధార్ ఆపరేటర్ వేల్పుల హరీష్ ఆధ్వర్యంలో సేవలు కొనసాగుతున్నాయని, 5–15 ఏళ్ల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్, కొత్త ఆధార్ నమోదులు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. పేరు, చిరునామా, జన్మతేదీ, మొబైల్ నంబర్ వంటి సవరణలకు యూఐడీఏఐ నిబంధనల మేరకు నామమాత్రపు రుసుము ఉంటుందని తెలిపారు.

# కూరగాయల హమాలీ లకు 8 ఏళ్లుగా కూలీ పెంపు లేదు

## హమాలీలకు కూలీ రేట్లు పెంచకుండా అడ్డుకుంటున్న కూరగాయల హోల్ సేల్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు

- శ్రమ దోపిడి కి గురి అవుతున్న కూలీలు
- ఆర్థిక ఇబ్బందుల్లో 60 కుటుంబాలు..
- హోల్ సేల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు..
- ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్..




గోదావరిఖని, జనంసాక్షి:
గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పనిచేస్తున్న హమాలీ కూలీలకు కూలీ రేట్లు పెంచకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కూరగాయల మార్కెట్ హోల్ సేల్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు దుండె మల్లేశం అడ్డుకుంటున్నాడని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్ ఆరోపించారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2019 నుండి కూలీ రేట్లు పెంచలేదని, హోల్ సేల్ వ్యాపారులు కాలయాపన చేస్తున్నారని, 40 ఏళ్లుగా ఈ మార్కెట్ లో పనిచేస్తున్న 60 హమాలీ కుటుంబాలు ప్రతి నెల 9 లక్షల రూపాయల వరకు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ప్రతి 2 ఏళ్లకు ఒకసారి కూలీ రేట్లు పెంచే ఒప్పందం ఉన్నా, 2019 జూన్ 19 తర్వాత ఒప్పందం పునరుద్ధరించ లేదన్నారు. హోల్ సేల్ వ్యాపారులు ట్రేడర్ లైసెన్సులు లేకుండా, ప్రభుత్వానికి ట్యాక్సులు చెల్లించకుండా, రైతులు తెచ్చిన కూరగాయల పై 10 శాతం కమిషన్ తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కూలీ రేట్ల పెంపు కోసం డిప్యూటీ లేబర్ కమిషనర్, కరీంనగర్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని హోల్ సేల్ వ్యాపారులతో చర్చలు జరిపే విధంగా,కొత్త కూలీ రేట్లు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు ఎం ఎ గౌస్, అటికేటి రాజు, బూడిద మల్లేష్, గన్నెర్ల చంద్రయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలి పెల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న అపాయం

## పట్టించుకోని ఆర్ అండ్ బి

**సారంగపూర్, జులై 20 జనంసాక్షి:**
సారంగపూర్ మండల కేంద్రంలోని స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ఎదురుగా సుమారు ముప్పై ఫీట్ల లోతుగల తోటబావి ఆర్ అండ్ బి రోడ్ కు ఆనుకొని అపాయకరంగా ఉంది. ఈ రోడ్ పైన ప్రతిరోజు కొన్ని వందల వాహనాలు వెళ్తుంటాయి. ప్రమాదవశాత్తు ఏదైనా వాహనం ఆ బావిలో పడితే ప్రాణాలు గాలిలో కలిసిపోయే ఆస్కారం ఉంది. రోడ్ కు బావికి మధ్యలో బేటుతో కట్టిన రైలింగ్ కుంగిపోయినది. వాహనదారులకు ఎలాంటి అపాయము కలగకుండ ఉండటానికి ఆర్ అండ్ బి శాఖ వారు చొరవ తీసుకొని యుద్ధ ప్రతిపాదికన బలమైన గోడ గాని, రైలింగ్ వేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని ప్రజలు కోరుచున్నారు.



## తోటి హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహించిన హోంగార్డు బుట్టి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందారు.తోటి ఉద్యోగి అకాల మరణంతో ఒంటరైన ఆయన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో గోదావరిఖని, రామగుండం సబ్‌యూనిట్లలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ.49,000లను సోమవారం అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్ సమక్షంలో శ్రీనివాస్ తల్లికి అందజేశారు.ఈ సందర్భంగా తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన హోంగార్డులను అడిషనల్ డీసీపీ అభినందించి,వారి సేవాభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీలు ప్రతాప్,రమేష్,ఆర్ఐ (హోంగార్డ్స్) పెద్దన్న, హోంగార్డులు నాథరి శ్రీనివాస్,ఇటిక్యాల సారయ్య, వేముల మహేందర్, ఎం.డి. ఆరిఫ్, సుద్దమల్ల మల్లేష్, మీస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన డబ్బులు హుండీలో వేసిన బుర్ర రవితేజ గౌడ్..




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 20 (జనంసాక్షి)**
వేములవాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సంవత్సరాల తరబడి జర్మనీలో ఉంటూ తనను ఓట్లేసి గెలిపించిన ప్రజలకు దూరంగా ఉండటాన్ని నిరసిస్తూ ఆనాటి వేములవాడ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ 2020 సంవత్సరంలో రాజన్న ఆలయం ముందు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.ఆనాడు బిక్షాటనలో జమ చేసిన డబ్బులను సోమవారం రవితేజ రాజన్న ఆలయ అభివృద్ధి కొరకు శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ హుండీలో వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రూ 150 కోట్లు కేటాయిస్తూ వేములవాడ పట్టణ అభివృద్ధి తో పాటు ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించారన్నారు.వచ్చే రెండు ఏళ్లలో రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరుగుతుందన్నారు.అయన వెంట డిసిసి లీగల్ సెల్ కన్వీనర్ వివేక్ గౌడ్, విశాల్,నాగరాజు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ విద్యార్థి ఉద్యమానికి మద్దతు

### ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

**కరీంనగర్ అర్బన్ , జులై 20 (జనంసాక్షి) :**
నీట్ పేపర్ లీకేజ్ కు నిరసనంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా నిరసన చేస్తున్న విద్యార్థులకు ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ మద్దతు తెలియజేశారు. సోమవారం కరీంనగర్ పట్టణంలో ని గాంధీ విగ్రహం వద్ద ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా ఒక మహా ఉద్యమంగా మారుతుందన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని, కరీంనగర్ బిడ్డలు నీట్, వివిధ పరీక్షలు రాసి నష్టపోయి ఉన్నారు గనుక కరీంనగర్ వాసి మంత్రి పొన్నం ప్రభాకర్ , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు విద్యార్థులకు మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ విద్యార్థులు కూడా గొప్ప నిరసన చేయాలని కోరారు. అందరూ ఐక్య సంఘటనగా ఏర్పడి రాజకీయాలను పక్కనపెట్టి నిస్వార్థంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో చిగిరి శ్రీధర్, కొంపల్లి రవీందర్, శ్రీరాముల కిషన్ బాబు, చిలువేరి రవీందర్ లు పాల్గొన్నారు.





## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను తనిఖీ చేసిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ బ్యూరో, జులై 20 (జనంసాక్షి) :**
ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో కొనసాగుతున్న " సర్ " ప్రక్రియలో భాగంగా సోమవారం కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పలు డివిజన్లలో పర్యటించారు. నగరంలోని క్రిస్టియన్ కాలనీతో పాటు జ్యోతినగర్ ప్రాంతాల్లో తనిఖీ చేసి పరిశీలించారు. ఓటర్ల జాబితా సవరణ తీరు పై బూత్ లెవెల్ అధికారులు, సూపర్ వైజర్, మానిటరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఆన్ లైన్ వివరాల నమోదు, తదితర విషయాల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, ఆన్ లైన్ పోర్టల్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నగర ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓ లకు సహకరించాలన్నారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలను వెను వెంటనే బిఎల్ఓలకు తిరిగి అందించి ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేస్కోవాలన్నారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్ రమణారెడ్డి, బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సుద్దులం దళిత ఉప సర్పంచుపై దాడి అమానుషం

### ఫోరం జిల్లా అధ్యక్షుడు మహేష్



**బోధన్, జులై 20 ( జనంసాక్షి ) :**
సుద్దులం గ్రామ పంచాయతి ఉపసర్పంచ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం ఉపసర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ గారి ఆదేశాల మేరకు సుద్దలం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చెవిటి నరేష్ ను నిజామాబాద్ జిల్లా ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వికార్ పాషా అధ్యక్షతన నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల ఉపసర్పంచ్ పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలేపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ, నరేష్ పై జరిగిన దాడి హేయమైన చర్య అని అన్నారు. కులాల పేరుతో దూషిస్తూ అభివృద్ధిని అడ్డుకోవడం గ్రామపంచాయతీ ఆర్థిక లావాదేవీలపై భయపెడుతూ సంతకాలు చేయించుకోవడం గ్రామ సర్పంచ్ తేనీటి హేమలత, భర్త లక్ష్మణ్ రెడ్డి యొక్క ఆగడాలు ఆపకపోతే తదుపరి కార్యాచరణ యావత్తు తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ఫోరం నుంచి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారిని కలిసి మెమొరాండం అందించారు.

## మల్లాపూర్ మండలంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్త్యంతర శిక్షణ ప్రారంభం



**మల్లాపూర్, జూలై 20 (జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనను అందించి విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఈఒఔ) కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్త్యంతర శిక్షణ శిబిరాన్ని సోమవారం మండల విద్యాధికారి శ్రీ కేతిరి దామోదర్ రెడ్డి ప్రారంభించారు. రాఘవపేట్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మండలంలోని 59 మంది ప్రాథమిక ఉపాధ్యాయులుఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, విద్యారంగం లో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచు కోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2022 నుంచి అమలు చేస్తున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఈఒఔ) కార్యక్రమం ద్వారా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను నిర్దేశిత స్థాయికి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.ఈ శిక్షణలో నూతన బోధనా పద్ధతులు, కార్యాచరణ ఆధారిత అభ్యాసం, విద్యార్థుల అభ్యసన స్థాయుల అంచనా, బోధన-అభ్యసన సామగ్రి వినియోగం, సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మల్లాపూర్ మండలంలో ఈ శిక్షణను రెండు విడతలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడత జూలై 20, 21, 22 తేదీల్లో, రెండో విడత జూలై 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమాన్ని జిల్లా రిసోర్స్ పర్సన్స్ విజయకుమార్,ప్రవీణ్ , మహేశ్ సందర్శించారు, రిసోర్స్ పర్సన్స్ గా శివకుమార్ ,రాజేందర్ , నిరంజన్ ,రాజమల్లేష్ వ్యవహరించారు.ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల అభ్యసన ఫలితాలు గణనీయంగా పెరుగుతాయని మండల విద్యాధికారి శ్రీ కేతిరి దామోదర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యేగా గెలిచిన బిడ్డగా ప్రశ్నిస్తా..

**- బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్.**

**- మేనిఫెస్టోలో హామీలు బరాబర్ అడుగుతాం.**

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..**

**ఆర్మూర్,జూలై 20(జనంసాక్షి):**
మేనిఫెస్టోలో,ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను బరాబర్ కొట్లాడి అడుగుతామని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వాక్యానించారు.ఆర్మూరు మండలంలోని అంకాపూర్ గ్రామంలో గృహనిర్బంధం లో ఉన్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఆర్మూర్ నియోజకవర్గంలోని ప్రజలు నాపై నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు.గెలిచిన బిడ్డగా వారి ప్రాథమిక హక్కుల కోసం,నియోజకవర్గ వాటాగా, ప్రతిపక్ష నేతగా ప్రశ్నిస్తానన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు బహిరంగంగా చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రులకు సవాల్ విసిరారు. ఉద్యోగాలు, ఉపాధి లేక, పిల్లల రియంబర్స్మెంట్ కు నోచుకోక ఇబ్బందులకు గురవుతున్నాం´న్నారు. తెలంగాణ ప్రజల పట్ల భారతీయ జనతా పార్టీ పెద్దన్న పాత్ర పోషించి ప్రజల పక్షాన నిలుస్తామన్నారు. భవిష్యత్తులో ఏ రాజకీయ నాయకుడు ఇచ్చిన హామీలు ప్రజలు మరిస్తే మళ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు పెంచి ప్రజలను మోసగిస్తారన్నారు. స్కూటీలను కాంగ్రెస్ నాయకుల షోరూములో నుండి లాక్కొని తీసుకెళ్లాలన్నారు.ఆ బిల్లును ఎమ్మెల్యేనైనా నాకు పంపిస్తే ప్రియాంక గాంధీకి పంపిస్తాను అన్నారు. తెలంగాణలోని 13వేల గ్రామాల్లో 30 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం హామీ ఇచ్చి మరిచిందన్నారు.కాంగ్రెస్ రాజకీయ నాయకుల ఇళ్లల్లో చొరబడి నాయకుల మెడల నుండి లాక్కోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి బిల్లును పంపించి బంగారాన్ని





ఇప్పిస్తామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.



## ఎం.ఎస్.ఎన్ కంపెనీ పరిధిలోని అసైన్డ్ భూములపై ఫిర్యాదు

**భిక్కనూరు జూలై 20 (జనం సాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రం సమీపంలో గల ఎం,ఎస్,ఎన్ కంపెనీ పరిధిలో ఉన్న అసైన్డ్ భూముల వ్యవహారంపై సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు గజ్జె వేణు, కర్రోళ్ల రాజు కలిసి తాసిల్దార్ సునీతకు వినతి పత్రం సమర్పించారు, ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఎం,ఎస్,ఎన్ కంపెనీకి సంబంధించిన భూవ్యవహారాలపై గతంలో పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది అయినప్పటికీ రెవెన్యూ అధికారులు భూముల వివరాలు,అక్రమానికి గురవుతున్న అసైన్డ్ భూముల వివరాలపై పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి,స్పష్టమైన చర్యలు తీసుకోవాలని,అసైన్డ్ భూములు కంపెనీ ఆధీనంలోకి ఎలా వచ్చాయి?,చట్టపరంగా అనుమతులు ఉన్నాయా? రెవెన్యూ రికార్డుల్లో జరిగిన పలు మార్పులు ఏవిధంగా జరగాయని పూర్తి వివరాలు అధికారులు ప్రజల సమక్షంలో పత్రిక ముఖంగా స్పష్టం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




## బహుజనులంతా సంఘటితం కావాలి

**- మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం**

**- ఈనెల 26న హైదరాబాద్ లో చత్రపతి సాహూజీ మహారాజ్ జయంతి సదస్సు**

**పెద్దపల్లి,జూలై 20(జనంసాక్షి) :**
తెలంగాణలోని బహుజానులంతా సంఘటితం కావాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1902 లోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఛత్రపతి సాహు మహారాజ్ 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. నేటి పాలకులు 80 శాతం పైగా ఉన్న బహుజన వర్గాలకు రిజర్వేషన్లు సరిగా అందకుండా చేస్తూ వారిని దేశ సంపదకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఛత్రపతి సాహు మహారాజ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ఉద్యమానికి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా బహుజన సేన ఆద్వర్యంలో హైదారాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే సదస్సుకు ప్రజాస్వామిక వాదులు, బహుజన సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు నోమూరి శ్రీధర్, నూనె కుమార్, ఆసం తిరుపతి, కట్కూరి సందీప్, గద్దల శంకర్, సంకెనపల్లి లక్ష్మణ్, బి. లక్ష్మణ్, లింగంపల్లి శంకర్, రాగమల్ల మధుకర్,దొడ్ల రమేష్, కోల శ్రీనివాస్,నల్లవెల్లి శంకర్,కొంకటి లింగమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## కప్ప తల్లి ఆట ఐదో రోజు పూర్తి

**వర్షాల కోసం వరుణ దేవుడికి ప్రత్యేక ప్రార్థనలు**



**సిరికొండ, జూలై 20 (జనం సాక్షి):**
సిరికొండ మండలం కొండూరు గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు గత ఐదు రోజులుగా సంప్రదాయబద్ధంగా కప్ప తల్లి ఆట నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ కార్యక్రమం ఐదో రోజుకు చేరుకోగా గ్రామమంతా భక్తిశ్రద్ధలతో పాల్గొంది.ఈ సందర్భంగా మహిళలు, పురుషులు, రైతులు బిందెలతో నీటిని కప్ప తల్లిపై పోస్తూ వరుణ దేవుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్మాల లత భాస్కర్, గోగు గోపాల్, నాయుడి లింబన్న, బయికడి రాజన్న, అన్నం సుదర్శన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ సభ్యులు గంగాధర్, జలంధర్, రవి, హరీష్, శీను, దినేష్తో పాటు గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. త్వరలోనే వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగి పంటలు సమృద్ధిగా పండాలని అందరూ ఆకాంక్షించారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన పెద్దపల్లి పాక్స్ నూతన కమిటీ

**పెద్దపల్లి,జూలై 20 (జనంసాక్షి) :**



పెద్దపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) నూతనంగా ఎన్నికైన చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విప్ విజయరమణారావు చైర్మన్ ముత్యాల నరేష్, డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సహకార సంఘం ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న అన్ని సేవలు, ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని, సహకార సంఘాన్ని రైతులకు మరింత ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని విజయ రమణారావు నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పాక్స్ సిఈఓ మెట్టు మధు, డైరెక్టర్లు నాంసాని సతీష్, ఎనగందుల రవీందర్, పిన్ రెడ్డి సుధాకర్ రెడ్డి, మేకల మల్లేష్, కలవేన సంపత్, జూపల్లి తిరుపతి రావు, ధోనేటి స్వరూప,వేల్పుల శ్రీనివాస్, పూరేళ్ల శంకర్ గౌడ్, భగీరం శ్రీనివాస్, ఈదునూరి ప్రసన్న, మానుపాటి రవి పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని విప్ విజయ రమణారావు ఘనంగా సన్మానించారు.

## చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ గామురళీధర్ రావు బాధ్యతల స్వీకరణ

**సుల్తానాబాద్,జూలై 20 (జనంసాక్షి) :**



మండలంలోని చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ గా గౌరవెల్లి మురళీధర్ రావు సోమవారం చిన్నకల్వల సింగిల్ విండో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.మురళీధర్ రావు తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు రుణపడి ఉంటానని మురళీధర్ రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నకల్వల సింగిల్ విండో సీఈవో వల్ల కొండ రమేష్ తో పాటు,డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు, పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి,జూలై 20(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, పెద్దపల్లి జిల్లా బీసీ (జెఏసి) చైర్ పర్సన్ దాసరి ఉష జన్మదినాన్ని పురస్కరించుకొని వారి అభిమానులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 30 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అంతరం వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆ తర్వాత, కేక్ కట్ చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, చాటివారికి సహకారం ఎంతో గొప్పదని, అనారోగ్య బాధితులకు ఎంతో ఉపయోగపడతదని ఎంతోమంది ప్రాణాలు కాపాడుతామని, అదేవిధంగా ఈ సంవత్సరం కొత్తగా ప్రత్యేకత ఏంటి అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ అభిమానులను రక్తం దానం చేపించండి అన్నారు కాబట్టి మేము రక్తం దానం చేస్తున్నాం మా రక్తంతో పెద్దపెల్లి నియోజకవర్గ రైతులకు నీరు లేక పరినట్లు వెనుకబడి పోయాయని ఇప్పుడు రక్తం ఇస్తున్నాం. ఇప్పుడైనా కనీసం మా రైతులకు మా రైతులకు పంటలు పండించడానికి ఈ సంవత్సరం వర్షాకాలం అయినప్పటికీ వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ఉన్న బాహుబలి, కన్నెపల్లి పంపు, లిఫ్ట్ చేసి నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఫిరోజ్, నల్లవెల్లి శంకర్, భారీగా యువత పాల్గొన్నారు.



